

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 23 నవంబర్ 2023 | www.navatelangana.com



సీపీఐ(ఎం) మ్యానిఫెస్టో విడుదల

- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు.. సంక్షేమ భవనాలు ఏర్పాటుకు కృషి
- వాడల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రులు •పట్టణాల్లోనూ ఉపాధి హామీ అమలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

సీపీఐ(ఎం) ఎన్నికల మేనిఫెస్టోను పటాన్‌చెరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి మల్లికార్జున్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సేవలో ఉంటున్న సీపీఐ(ఎం)ను ఈ ఎన్నికల్లో ఆదరించాలన్నారు. సుత్తి కొడవలి చుక్కా గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పారిశ్రామిక వార్డుల్లో కార్మిక సంక్షేమ భవన నిర్మాణాలకు తనవంతు కృషి చేస్తాన న్నారు. బస్తీల్లో, కార్మిక వాడల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల ఏర్పాటు.. ఈఎస్ఐ ఆసుపత్రిని 500 పడకలకు పెంచుతామన్నారు. జిన్నారం, బొంతపల్లి, కాజిపల్లి ప్రాంతాల్లో ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు.. కాలుష్య నియంత్రణ కోసం పోరాడుతానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎంఎంటీఎస్ రైలు పటాన్‌చెరు వరకు వచ్చే విధంగా ప్రభుత్వంతో పోరాడుతానన్నారు. మెట్రో రైల్ సంగారెడ్డి వరకు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీరు.. అన్ని పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రక్షిత మంచి నీరు అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఐటిఐని ఆధునికరిస్తామన్నారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఉపాధి హామీని ప్రతిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ పథకం అమలు కోసం కృషి చేస్తానన్నారు. దళిత వాడల్లో సామూహిక మహనీయుల భవనాలు నిర్మిస్తామని, వృత్తిదారుల వృత్తి రక్షణ కోసం, వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో వలస కార్మికుల కోసం అన్ని మండలాల్లో ప్రత్యేక కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల భవనాల నిర్మిస్తామని స్వయం ఉపాధి కల్పిస్తామన్నారు. ఒంటరి మహిళలు పారిశ్రామిక మహిళల కోసం ప్రత్యేక భవనాలు నిర్మిస్తామన్నారు. ముస్లిం మైనార్టీలకు మాతృభాషలో బోధనకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు, భాష అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాబట్టి సుత్తి కొడవలి గుర్తుపై ఓటు మిగతా 2లో..

జనం హోరు

- మొగ్గు ఏ వైపో • రోజు ప్రచారంలో గుంపులు గుంపులు • రోడ్‌షోలు, బహిరంగ సభలకు భారీ జనం
- కేసీఆర్, రేవంత్ సభలకు జనవాహిణి • సభ సక్సస్‌తో గెలుపు ధీమా • అన్ని జెండాలు మోస్తున్న జనం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో జనం హెూరెత్తుతున్నారు. రోజువారి ప్రచారంలో గుంపులు గుంపులుగా బారులు తీరుతున్నారు. రోడ్‌షోలు, బహిరంగ సభలకు తండోప తండాలుగా తరులుతున్నారు. బీఆర్ఎస్ నేత, సీఎం కేసీఆర్, కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రచార సభలు జనవాహిణితో నిండిపోతున్నాయి. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ రోడ్‌షోలకు కూడా భారీగా జనం వస్తున్నారు. రోడ్‌షోలు, బహిరంగ సభలు, రోజువారి ప్రచారాలు సక్సస్ అవుతుండడంతో ఆయా పార్టీల్లో గెలుపుపై ధీమా పెరుగుతోంది. ఇదంతా ఒక వైపు కనిపిస్తున్న దృశ్యమైతే.. అభ్యర్థులు మాత్రం ఓటు రూపంలో మొగ్గు ఏ వైపుకు ఉంటుందోనన్న టెన్షన్‌కు గురవుతున్నారు. బూతు లెవల్ లెక్కలేస్తూ ఓట్ల సమీకరణ కోసం చాపకింది నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లోనూ నువ్వానేనా అన్నట్లు పోటీ నెలకొనడంతో ప్రచారంలో దూకుడు పెంచారు. రాంత్రింబవళ్లు కంటిమీద కునుకులేకుండా జనం మధ్యలో ఉంటున్నారు. ఎన్నికల ప్రచారం ఫీక్ స్టేజికి చేరింది. క్షణం తీరిక లేకుండా అభ్యర్థులు ప్రచారంలో కనిపిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం పార్టీల అగ్రనేతలు రోడ్‌షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం పార్టీలు నిర్వహించే ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు జనం భారీ ఎత్తున వస్తున్నారు. ఏ పార్టీ సభ పెట్టినా మైదానాలు కిక్కిరిపోయేలా జనం కనిపిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ అధినేత, మిగతా 2లో..



పోలింగ్‌కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ఎలక్షన్ ఆఫ్ ఇండియా డీఈసీ నితీష్‌కుమార్ వ్యాస్

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

పోలింగ్‌కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ ఆఫ్ ఇండియా డీఈసీ నితీష్‌కుమార్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డీఈసీ నితేష్ కుమార్ వ్యాస్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ప్రతి అసెంబ్లీ మిగతా 2లో..



బీజేపీ, కాంగ్రెస్ బండారం బయటపెట్టిన నిర్మలా సీతారామన్

- మంత్రి హరీశ్‌రావు •చేతులు జోడించి రైతులకు విజ్ఞప్తి
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాయిలకాడ మీటర్లు పెట్టేందుకు అంగీకరించినట్లే

నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ తప్ప ఇతర ప్రాంతాలలో మోటార్లకు మీటర్లు పెట్టారని బీజేపీ, కాంగ్రెస్ బండారం బయటపెట్టారని మంత్రి హరీశ్ రావు అన్నారు. చేతులు జోడించి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాయిలకాడ మీటర్లు పెట్టేందుకు అంగీకరించినట్లేనని అన్నారు. బుధవారం శివ అనుభవ మండపంలో మిగతా 2లో..



సీపీఎం నుంచి కళావతి, రమణారెడ్డి, భాస్కర్‌ల బహిష్కరణ

సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించిన సీపీఎం జిల్లా నాయకురాలు దాసరి కళావతి, ఐనాపూర్, లెనిన్ నగర్ సర్పంచ్‌లు రమణారెడ్డి, సనాది సబిత భాస్కర్‌లను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు, నిర్ణయాలకు భిన్నంగా వ్యవహరిస్తూ, బూర్జువా పార్టీలతో జతకట్టి, పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేస్తూ మిగతా 2లో..



సీపీఐ(ఎం) మ్యానిఫెస్టో విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, జి సాయిలు, ఏ మాణిక్, బి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి కళావతి, రమణారెడ్డి, భాస్కర్‌ల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీకి నష్టం చేయాలని చూసిన వీరిని సీపీఎం నుంచి బహిష్కరిస్తున్నామని అన్నారు. ఈరోజు నుంచి వారికి సీపీఎంకు, ప్రజా సంఘాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. వీరిపట్ల పార్టీ సభ్యులు ప్రజాసంఘాల కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు వీరికి బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, మద్దూర్ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, చోప్పరి రవికుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, అత్తిని శారద, నాయకులు తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, నరసవ్వ, దాసరి బాలస్వామి, తాడూరు మల్లేశం, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి భాస్కర్, చెక్క యాదగిరి, బోయినీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సీవిజల్ యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఓటర్ చిట్టీలు అందజేత కార్యక్రమం 70 శాతం పూర్తయిందన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఇంటి వద్ద నుండి ఓటు వేసే కార్యక్రమం గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ ఫెసిలిటీ సెంటర్లు, పోలింగ్ బూత్లను నిర్వహణ స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ సెంటర్లో ఏర్పాటు ప్రక్రియ అధికారులందరితో పలుమార్లు పర్యవేక్షించి ఏర్పాట్లను త్వరగా చేయాలని ఆదేశించామన్నారు. సమావేశంలో డిపిఆర్ఓ రవీ కుమార్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తం

నవతెలంగాణ-ఝరాసంగం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతురాజ్యం వస్తుందని, కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తమని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. వస్తున్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఝరాసంగం మండల పరిధిలోని అనంత్ సాగర్, ఏడాకులపల్లి, జునేగావ్, గుంత మర్పల్లి, నర్సాపూర్, ఝరా సంగం, కురు-సంగం, కొల్లూర్, కప్పాడ్, కంబాలపల్లి, మేదపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, నాయకులు శంకర్ పాటిల్, శ్రీశైలం, అనిల్, సిద్ధు పాటిల్ పాల్గొన్నారు.

కౌన్సిలర్ కల్పన ఆధ్వర్యంలో ప్రచారం

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 17 వార్డులో కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.పలువురు బీఆర్ఎస్ మహిళ నాయకురాల్లు ఉన్నారు.

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం

నవ తెలంగాణ -గజ్వేల్

'సీఎం కేసీఆర్‌ను గెలిపిద్దాం. బీఆర్ఎస్ సర్కారును తెచ్చుకుందాం' అంటూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం 16వ వార్డులో లక్ష్మీ ప్రసన్ననగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి తిరిగి భారత రాష్ట్ర సమితి సర్కారును తెచ్చుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుంచి పోటీ చేయడంతో అభివృద్ధి మరింత జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

జనం హోరు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పది నియోజకవర్గాలకు గాను ఇప్పటికే నారాయణఖేడ్, హుస్నాబాద్, సిద్దిపేట, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభలు జరిగాయి. సీఎం కేసీఆర్ పాల్గొన్న సభల్లో జనం తండో పతండాలుగా వచ్చారు. నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన సభలకూ అంచనాలకు మించి జనం హాజరుకావడంతో బీఆర్ఎస్ అభ్యర్థుల్లో గెలుపు పట్ల దీమా కనిపిస్తుంది. జహీరాబాద్, పటాన్‌చెరు గురువారం, సంగారెడ్డి, అందోల్ నియోజకవర్గాల్లో సోమవారం కేసీఆర్ ప్రచార సభల్లో పాల్గొననున్నారు. భారీ ఎత్తున జన సమీకరణ కోసం అభ్యర్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన రోడ్‌షోలకు జనం భారీగా వచ్చారు. బీఆర్ఎస్ సభలకు అనూహ్య స్పందన లబిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించే సభలకు కూడా జనం భారీగా తరలివస్తున్నారు. నర్సాపూర్, నారాయణఖేడ్, గజ్వేల్‌లో నిర్వహించిన విజయభేరి సభలకు రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. అంచనాకు మించి జనం హాజరవ్వడంతో రేవంత్‌రెడ్డి సైతం ఆచర్యానికి గురవుతున్నారు. నర్సాపూర్ సభకు వచ్చిన జనాల్ని చూసి రేవంత్‌రెడ్డి గింత మంది వస్తరని నేను అనుకోలేదని వ్యాఖ్యానించరు. సంగారెడ్డి, మెదక్‌లో నిర్వహించిన ఖర్గే సభలకు కూడా జనం భారీగా హాజరయ్యారు. బీజేపీ సైతం గజ్వేల్, నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గాల్లో నిర్వహించే సభలకు భారీ జనం తరలి వచ్చేలా చూస్తున్నారు.

ప్రచారానికి వచ్చే వాళ్లంతా ఓటేస్తరన్న గ్యారంటీ ఏంటీ..?

అన్ని పార్టీల అభ్యర్థుల ప్రచార సభలకు జనం భారీగా వస్తున్నారు. రోజువారిగా నిర్వహించే ఇంటింటి ప్రచారానికి జనం గుంపులు గుంపులుగా వస్తున్నారు. బోనమెత్తి, కోలాటమాడి, డప్పు, వాయిద్య బృందాలుగా ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచారాలు, సభల్లో పాల్గొంటున్నారు. బైక్ ర్యాలీలకూ యువత పెద్ద ఎత్తున పాల్గొంటుంది. వీళ్లందరికీ రోజువారిగా డబ్బులు చెల్లించి తీసుకొస్తున్నందున వీళ్లంతా ఓటేస్తారన్న గ్యారంటీ ఏమీలేదు. అందుకే అన్ని పార్టీల అభ్యర్థుల ప్రచారాల్లోనూ కనిపిస్తున్న జనమంతా ఈవీఎంలలో తమ గుర్తుకే ఓటేస్తారా లేదా అనేది లెక్కలేస్తున్నారు. కార్యకర్తలు, నాయకులే వెంట తిరుగుతున్నా చివరికి ఓటు వేసే విషయంలో ఏం చేస్తారో అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇక సాధారణ జనం గురించి ఎట్ల నమ్మేది అనే చర్చ నడుస్తుంది. ప్రచారాలు, సభలకు వస్తున్న జనంపై నమ్మకం పెట్టుకుని దీమాగా ఉంటే పుట్టిమునుగుద్దనే అభిప్రాయమూ వ్యక్తమవుతుంది. అందుకే ప్రతి ఓటరుపై ఒక అంచనాకు వచ్చేందుకు బూత్‌లెవల్లో ఓటరు జాబితాల్ని పరిశీలించి అనుకూల, వ్యరేతిక ఓటర్లను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. పార్టీ, అభ్యర్థి పట్ల ఉన్న నమ్మకంతో ఓట్లు వేసే వాళ్ల సంఖ్య కంటే తటస్తంగా ఉండే వాళ్లే కీలకంగా మారనున్నారు. రోజువారిగా ప్రచారాలకు, బహిరంగ సభలకు డబ్బులిస్తే వచ్చే జనం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది కూడా ప్రభావం చూపనుంది. అందరూ డబ్బులిచ్చినా వారకంటూ ఒక అభిప్రాయం ఉంటుంది. అదేమిటనేది లోతుగా తెల్సుకోకుండా వాళ్ల తమ ఖాతాలోనే జమ చేసుకుంటే నష్టం వాటిల్లే ప్రమాదముందనే విషయాలపై కూడా ఆరా తీస్తున్నారు. సభలు, రోడ్‌షోలకు హాజరవుతున్న జనాల్ని చూసి తటస్థ ఓటర్లు ప్రభావితులయ్యే అవకాశముంది. అది ఏ పార్టీకి ఏ మేరకు కలిసొస్తుందో అనేది కూడా గమనిస్తున్నారు. చివరి వరకూ ఉత్కంఠగా సాగే పోటీలో రోజువారిగా వచ్చే ప్రచారకులు, సభలకు వచ్చే జనంపై నమ్మకం పెట్టుకోకుండా నిర్థిష్టంగా పడే ఓట్లపై ఆరా తీస్తున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ బండారం బయటపెట్టిన నిర్మలా సీతారామన్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు అబద్దాలతో బీజేపీ నాయకులు అదరగొట్టే ప్రయత్నం చేశారని, మోటార్లకు మీటర్ల అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కుండ బద్దలు కొట్టారన్నారు. తెలంగాణ బీజేపీ నాయకులు ఓట్ల కోసం ఏం ముఖం పెట్టుకొని తిరుగుతారని, ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, అరవింద్ ఓట్లు ఎలా అడుగుతారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టను అని కరాఖండిగా అసెంబ్లీలో చెప్పిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. 12 రాష్ట్రాల్లో ఇప్పటికే మీటర్లు పెట్టారని, మరికొన్ని దరఖాస్తు వచ్చాయని నిర్మలనే తెలిపారని తెలిపారు. రైతుల పక్షాన నిలబడ్డది ఒక్క కేసీఆర్ మాత్రమేనని, కాంగ్రెస్ పాలిత రాజస్తాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మీటర్లు పెట్టేందుకు అంగీకరించాయని, తప్పిపోయి తెలంగాణలో గెలిస్తే ఇక్కడ కూడా మీటర్లు పెడతారని అన్నారు. 5 గంటల కరెంట్ అని శివకుమార్ బట్టబయలు చేశారని, కాంగ్రెస్, బీజేపీ రెండు రైతుల పాలిత శత్రువులని అన్నారు. యూపీఏ వేసిన స్వామినాథన్ కమిటీని ఆ పార్టీ తుంగలో తొక్కిందని, మోడీ గెలవగానే అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. బీజేపీ పాలిత యూపీ, అస్సాం, మణిపూర్‌లో మీటర్లు పెట్టారని, ఇండియా కూటమి తమిళనాడు, బెంగాల్, కేరళలో పెట్టారని, బీజేపీ, కాంగ్రెస్ సంబంధం లేకుండా ఏపీ, మేఘాలయలో మీటర్లు పెట్టాయని, మోటార్లకు మీటర్లు పెట్టనని అసెంబ్లీలో ప్రకటించిన ఏకైక రాష్ట్రం, సీఎం కేసీఆర్ అని అన్నారు. 69 లక్షల రైతుల ప్రాణాలు ముఖ్యమని అన్నారు. రైతును నిలబెట్టింది కేసీఆర్, మనం ఇప్పుడు కేసీఆర్‌ను నిలబెట్టాలని కోరారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104 ఉండగా 2023లో రూ.3,17,117లకు పెరిగిందన్నారు. 2014లో 10వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు మొదటి స్థానానికి ఎదిగిందని, సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన కృషితో ఇది సాధ్యమైందన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.1,72,000 మాత్రమే అంటే తెలంగాణ కన్నా రూ.1,45,000 తక్కువ మీ అసమర్థతను ఎందుకు ఒప్పుకోలేదని అన్నారు. అప్పుల గురించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చెప్పడం నిజంగా సిగ్గుచేటని, 2014లో కేంద్రంలో మీరు అధికారంలోకి వచ్చేనాటికి దేశం మీద ఉన్న అప్పు దాదాపు రూ.55 లక్షల కోట్లు, ఇప్పుడు రూ.155 లక్షల కోట్లు దాటిందని అన్నారు. అంటే ప్రతి నెల దాదాపు రూ.లక్ష కోట్లు అప్పు చేసిన ఘనత మీదన్నారు. అప్పులు తగ్గిస్తున్నామని పచ్చి అబద్ధాలు చెప్పడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కొంత జీతాలు ఇవ్వడంలో ఆలస్యం అయ్యిందని, ఇబ్బంది జరిగిన మాట వాస్తవమని తెలిపారు. కేంద్రంలో మనం కీలక పాత్ర పోషిస్తం, కేసీఆర్ ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, రాబోయే రోజుల్లో మొదటి తేదీన వేతనం ఇచ్చేలా చూస్తామన్నారు. 9 ఏళ్లలో 133 శాతం వేతనాలు పెంచింది బీఆర్ఎస్ అని, నాడు జీతాలు, పింఛనర్లపై రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తే నేడు రూ.60 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాం అంగన్వాడీ, ఆశా, వీఏవోలను గుర్రాలతో తొక్కించారన్నారు. వీఆర్ఏ,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసింది కేసీఆర్ అని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు, పింఛనర్లు, చిరు ఉద్యోగులు ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, కొండం సంపత్ రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ బీఎస్పీ అభ్యర్థి జక్కని సంజయ్ కుమార్‌కు పద్మశాలీల సంపూర్ణ మద్దతు

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కని సంజయ్ కుమార్‌కు తమ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు చేనేత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ప్రకటించారు. బుధవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమాకారుడుగా, బీసీల హక్కుల సాధన కోసం గత 13 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ విజయం సాధించే దిశగా అడుగులు వేస్తామన్నారు. రాష్ట్రంలోని పద్మశాలీలందరం వచ్చి ప్రచారం ముమ్మరం చేస్తామని ప్రకటించారు. సంజయ్ కుమార్‌కు అవకాశం కల్పించిన బీఎస్పీ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాధికారం వస్తేనే తమ హక్కులు సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక నాయకులు ప్రసాద్, రమేష్, రాజు, బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడూరి కరుణకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేయొద్దు

నవ తెలంగాణ -గజ్వేల్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 9వార్డ్ కౌన్సిలర్ మామిడి విద్యా రాణి శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్కర్ నర్సింగరావు అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మోసం మాటలు చెబుతున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే బిజెపి కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయం వచ్చిందని అన్నారు. ఓట్లు ఉన్నప్పుడే బిజెపి కాంగ్రెస్ నాయకుడు కల్పిస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారని ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం ఒకసారి బిజెపి, కాంగ్రెస్ నాయకులు తిరిగి చూస్తే తలకాయ తిరిగి కిందపడిపోతారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూడకుండానే కళ్లులేని కబోదులుగా బీజేపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చిల్లర మాటలు మానుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం

నవ తెలంగాణ- గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్లకు చోటు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావన్నారు. సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి అని ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు మాత్రమే చెప్తుందని, కేసీఆర్ హామీలు ఇవ్వని పథకాలు కూడా ప్రవేశపెట్టి దేశంలో ఇప్పుడు గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఉమ్మడి ఏడు మండలాల్లో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నామన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s, Shriram Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Sri Rudraram Ramulu, S/o. Narsaiah,** aged about 46 years, Occupation: Daily Wage Labour, R/o. H.No.5-77, Singaram Village, Kondapak Mandal, Siddipet District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY:- All that the Newly Constructed House in Plot No.104/S in Survey Nos.273, 279, 326, 331 with built up area 594 square feet in open place admeasuring to 250 square yards Situated at R & R Colony, Mutrajpally Village of Gajwel Mandal, Siddipet District, within the Limits of Gajwel-Praganapur Municipality and bounded by:-North : Open Place, South : Plot No.103, East : Road, West : Plot No.91, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAIU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s Shriram Finance Limited, Mallapur Branch, Medchal-Malkajgiri District, is. dealing with financing business. In the course of business, **Sri Pittla Kishan, S/o. Yellaiah,** aged about 27 years, Occupation: Pvt. Job, R/o. H.No.1-43, Mutrajpally Village, Gajwel Mandal, Siddipet District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the ACC House bearing No.3-15/Part, plinth area 242 square feet of ACC Roof, admeasuring an area of 91.66 square yards or its equivalent to 76.63 square meters, Situated at Block No.3, Residential Area, Mutrajpally Village and Grampanchayat, Gajwel Mandal and SRO, Siddipet District and bounded by:- North : House and Open Place of Donor, South House and Open Place of Pitla Swamy, East : Road, West : House of Markanti Swamy, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAIU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

గిరిజనులపై కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపు

- బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి
- మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్



నవతెలంగాణ-మెదక్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తున్నదని, జనాభాకు అనుగుణంగా ప్రస్తుత ఎన్నికల్లో గిరిజనులకు టిక్కెట్లు కేటాయించలేదని మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్లం లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను పట్టించుకోలేదని ఆరోపించారు. మన ఆరాధ దైవం అయిన సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను జరపలేదన్నారు. తెలంగాణ జనాభాలో గిరిజనులు ఏడు శాతం ఉండగా.. కాంగ్రెస్ పార్టీ ఐదుగురికి మాత్రమే టికెట్ ఇచ్చిందన్నారు. జనాభాలో మూడు శాతం ఉన్న కులస్తులకు రేవంత్‌రెడ్డి ఏడు సీట్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారిని దగ్గరకు రానివ్వద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నట్టు చెప్పారు. అంతేకాకుండా గిరిజనులకు వివిధ పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. గిరిజనుల అంతా ఏకతాటిపై ఉండి మెదక్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వర్షాకాలం వస్తే ఉసిళ్లు.. ఎన్నికలొస్తే విజయశాంతి

వర్షాకాలం వస్తే ఉసిళ్లు ఏ విధంగా వస్తాయో ఎన్నికలు వస్తే విజయశాంతి అదేవిధంగా వస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ.. మాజీ ఎంపీ విజయశాంతికి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే పదవులు వచ్చాయన్నారు. తన కొడుక్కు టిక్కెట్ ఇవ్వకపోవడం వల్ల మైనంపల్లి హనుమంతరావు స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజల కష్టాలు తెలుసని, కష్టాలు ఉన్నచోట కేసీఆర్ సంక్షేమ పథకం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి బాటలో నడవాలంటే తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావాలని, అందుకు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, లంబాడి హక్కు ల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వాసు నాయక్, జాతీయ కార్యక సభ్యులు కిషన్ నాయక్, రాష్ట్ర సంఘ బాధ్యులు వసంత్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శ్రావణ్ నాయక్, సాయి నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో అండగా ఉంటా.. ఆదరించి గెలిపించండి..

నవతెలంగాణ-మెదక్

'ఆపదలో అండగా ఉంటా.. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి' అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మెదక్ పట్టణంలోని 9,11,26, 27 తదితర వార్డుల్లో బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేండ్లుగా మెదక్ పట్టణాన్ని ప్రగతి బాటన నడిపిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రాంత ఆడబిడ్డగా ప్రజల కష్టాసుఖాలు బాగా తెలుసన్నారు. ఈ ఎన్నికల్లోనూ మరోమారు కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు మేడి కళ్యాణి, జయశ్రీ, సుంక ఐయ్య, సమియొద్దీన్, గడ్డమీద యశోద, శేకమ్మ, కోఆప్షన్ సభ్యులు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

మతితప్పి మాట్లాడుతున్న కేసీఆర్

- కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విమర్శలు



నవతెలంగాణ-కౌడిపల్లి

సీఎం కేసీఆర్ మతి తప్పి కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని ముట్రాజ్ పల్లి, రాజిపేట, వెంకటాపూర్, జాజితాండ, రైలాపూర్, వెంకట్రావుపేట్‌తోపాటు పలు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వార్థం కోసం పార్టీ మారి తప్పుడు ప్రచారం చేస్తున్న అధికార పార్టీ నాయకులపై ప్రజలు బుద్ధి చెప్పినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. సునీత రెడ్డిని నమ్ముకున్న ఎంతోమంది కార్యకర్తలను ఆమె నట్టేట ముంచిందన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన పాలనపై గ్రామాల్లో నిలదీయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి చేతి గుర్తుకి ఓటేసి తనను గెలిపించాలన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ వార్డ్ మెంబర్లు, నాయకులు..

రాజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ బాంచ శ్రీనివాస్, జాజి తండాలో గేమియా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బాల్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, చాకలి మల్లేశం, శ్రీధర్ గౌడ్‌తో పాటు 150 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, సత్యనారాయణ, యాదగౌడ్, శ్రీకాంత్, ప్రవీణ్, అరవింద్, పర్వతాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోచయ్య, ధన్సింగ్, రఘు, ఎస్సీ అధ్యక్షులు రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పరంలాల్, శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ పాషా, సీపీఐ జిల్లా నాయకులు కాలేజ్ తదితరులున్నారు.

రైతులతో ఇండిపెండెంట్ అభ్యర్థి మాటామంతీ

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కొమ్మాట స్వామి.. మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో బుధవారం రైతులతో మాటామంతీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండ్ల గంప గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు వేడుకున్నాడు. మెదక్ నియోజకవర్గం వెనుకబడ్డదని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా అభివృద్ధి చేయలేదని.. తనను ఓటేసి నన్ను గెలిపిస్తే..అభివృద్ధి చేస్తానన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT MEDAK.
O.S.No. 03 of 2023
Between:
M. Narasimha Rao ...Plaintiff
AND
To whomsoever it may be concern. ...Defendant No.3
NOTICE
Please take notice that, the Plaintiff herein namely M. Narsimha Rao, S/o. Sri M. Vishwanath Rao, Aged about: 61 yrs, Occ: Agriculture, R/o. H.No. 13-67,Nehru Nagar Colony, Serilingampally, Hyderabad - 500 019 have filed the above suit praying above Hon'ble Court to declare him as Legal Heir and successor of the suit schedule property ie Sy.No. 434/అ/1, extent Ac.0.03 gts, Sy.No.435/అ/1,extent Ac.0.06 gts, and Sy.No. 441/అ, extent Ac.0.01 gts, total Ac. 0.10 gts, all the land situated at Palvancha (V), Tekmal Mandal, Dist. Medak and the above suit is posted on 07-12-2023, before the above said court. and persons who are having any objections may appear either in person or through counsel, on the above said date and court.
//BY ORDER OF THE COURT //
Sd-
S.SHIVA PRASAD
Advocate

సొంతగూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం సొంతగూటికి చేరారు. ఇటీవల నర్సాపూర్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిర్వహించిన విజయభేరి సభలో మాసాయిపేట మండలానికి చెందిన రామంతపూర్ సర్పంచ్ గోపీనాయక్ అదే మండలానికి చెందిన హకీంపేట్ సర్పంచ్ విట్టల్ నాయక్‌తో పాటు కౌడిపల్లి మండలం సలాబాత్ పూర్ గ్రామానికి చెందిన పెద్ద సాయిరెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక మళ్లీ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సొంతగూటికి చేరారు. వీరికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిలు బిఆర్ఎస్ కండువా కాపీ పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లిలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కౌడిపల్లిలో బుధవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల పురం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను తెచ్చిందన్నారు. కాబట్టి మూడోసారి కూడా ఆదరించి గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, సొసైటీ వైస్ చైర్మెన్ చిలుమల చిన్నచిన్నం రెడ్డి, ఎంపీటీసీ కాలేరు మంజుల శివాంజనేయులు, వార్డ్ మెంబర్ తిరుమలేష్, యూత్ నాయకులు డాక్టర్ దుర్గేష్, పొల నవీన్ కుమార్, సందీప్, మక్బూల్, మురళి, బర్లకృష్ణ, ఇట్టబోయిన లక్ష్మణ్, మోటార్ మెకానిక్ నవీన్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మెదక్

పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎన్నికల సాధారణ పరిశీలకులు పృథ్వీ రాజ్ బీపీ ఐఏఎస్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రా ల్లో మైక్రో అబ్జర్వర్స్‌తో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, కేంద్ర ఎన్నికల సంఘం మెదక్ జిల్లాకు నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు పృథ్వీరాజ్ బీపీ ఐఏఎస్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్స్‌ను కేటాయించామన్నారు. మైక్రో అబ్జర్వ ర్సలు పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, తాగు నీరు, విద్యుత్, టయి లెట్స్, లాంటి సదుపాయాలు, పోలింగ్ నిర్వహణ, ఈవిఎం వివిపిఏటి పోలి ంగ్ ఏజెంట్‌ల నియామకం, ఇంక్, ఫామ్ 17 నిర్వహణ జాగ్రతగా పరిశీ లిం చాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, మాక్ పోలింగ్, ఇంటి నుంచి ఓటు వేయడం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు చోటు లేకుండా చూడాలని, ఎన్నిక ముందు ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మాదేవేందర్‌రెడ్డికి ఏకగ్రీవ మద్దతు

నవతెలంగాణ-మెదక్

మెదక్ మండలం శివాయపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డికి ఏకగ్రీవ మద్దతు తెలిపారు. ఈ మ మేరకు ఆ సంఘం గ్రామాధ్యక్షులు కిష్టయ్య ఆధ్వర్యంలో బుధవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవ ృత్తులకు ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. కాబటి తాము బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఉపాధ్యక్షులు నర్సిం లు, కార్యదర్శి రాములు, సహాయ కార్యదర్శి బాలేష్, కోశాధికారి సత్తయ్య, మున్నూరు కాపు సభ్యులు నరేందర్, ప్రభాకర్, రాజు, రవి, విట్టల్, మల్లేశం, సత్యనారాయణ, నాగరాజు, వెంకటి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించండి

నవతెలంగాణ-కౌడిపల్లి

పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి.. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ గుప్త ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేం డ్లుగా తెలంగాణ అభివృద్ధి పథంలో నెం.1 రాష్ట్రంగా దూసుకుపోతు న్నదన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాల న్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సునీతరెడ్డిని గెలిపించాలని కోరారు

కాంగ్రెస్‌లో చేరిన శివంపేట మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్‌కు చెందిన శివంపేట మాజీ సర్పంచ్ గడ్డమీది అనిత కృష్ణ గౌడ్‌తో పాటు గూడూరు గ్రామ పంచా యతీకి చెందిన వార్డు సభ్యులు చందు భాష, యూసుఫ్, మన్నె నర్సింలు లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్య క్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సువాసిని రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని చిన్నశంకరంపేటలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్య ర్థి మైనంపల్లి రోహిత్‌రావు భారీ మెజార్టీతో గెలువబోతున్నారని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ జీవన్ కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు పెంటయ్య, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట మాజీ మండల అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ.. ఎక్కడ చూసిన పద్మ దేవేందర్‌రెడ్డికి అనుకూలంగా పవనాలు వీస్తున్నాయన్నారు. మరోమారు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో పద్మ దేవేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల మాజీ జడ్పిటిసి విజయలక్ష్మి, నస్కల్ మాజీ సర్పంచ్ అనితారెడ్డి, నంద గోకుల్ సర్పంచ్ బుర్ర బాల నర్సవ్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

తనయుడి కోసం తల్లి ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ఎంతగానో వెనుకబడిపోయిందని అసలు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఏమి చేస్తుందని ప్రశ్నించారు.? మెదక్ నియోజకవర్గంలో సిద్దిపేట లీడర్ల జోక్యం ఏందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి మైనంపల్లి రోహిత్ కు మద్దతుగా నిలబడి ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే మెదక్ నియోజకవర్గన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తారని ఆమె అన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి మైనంపల్లి రోహిత్ రావును ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. అనంతరం నస్కల్, చల్మెడ గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారుతి, పంజా మహేందర్, నసీరుద్దీన్,వెంకట్ గౌడ్,అజయ్ , పంజా బాబు, జాల శ్రీకాంత్, జాల రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మహేందర్ రెడ్డి రాజీనామా



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారానికి చెందిన సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై ఉన్న అసంతృప్తితోనే పార్టీకి రాజీనామా చేసినట్టు చెప్పారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేసిన ప్రమాణం ఏమైందని.. 59జీవో కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎందుకు న్యాయం చేయలేదన్నారు. పుస్తెలు అమ్మి, బంగారం తాకట్టు పెట్టి ప్రభుత్వానికి కట్టిన లక్షల రూపాయలు ఏమైపోయాయన్నారు. అప్పటి ప్రభుత్వం ద్వారా ఋణాలు పొంది ఇళ్ల కట్టుకుని, ఋణ మాఫీ పొందిన లబ్దిదారులకు పట్టాలు ఎందుకు ఇప్పించలేదన్నారు. ప్రభుత్వ స్థలాన్ని రైతుబజార్ పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నించినా ఎందుకు అడ్డుకోలేదన్నారు. కుడికుంట కోసం ఇరిగేషన్ శాఖ ద్వారా కేటాయించిన రూ.32లక్షలకు సంబంధించిన నిధుల సంగతి ఏమిటో చెప్పాలన్నారు. గత ఎన్నికల ముందు హరీశ్‌రావు ఇచ్చిన మినీ ట్యాంకు బండ్ ఏమైందని, బతుకమ్మ ఘాట్ ఎక్కడుందన్నారు. ఐదేండ్లు గడిచినా ఈ హామీలు ఎందుకు నెరవేరలేదని ప్రశ్నించారు. ఇలాంటి ఎన్నో సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. తాను బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతు ఇస్తునట్టు బదులిచ్చారు.

అంగట్లో సరుకులా టికెట్లు అమ్ముకుంటున్నారు

- బీజేపీపై ఎమ్మెల్యే జీఎంఆర్ ఫైర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

మతతత్వమే ఎజెండాగా పనిచేస్తున్న బీజేపీకి తెలంగాణలో స్థానం లేదని.. అంగట్లో సరుకులా ఎమ్మెల్యేల టికెట్లు అమ్ముకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని పటాన్చెరువు శాసనసభ్యులు, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. పార్టీ సీనియర్ నాయకులు గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు కోటే శంకర్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు మన్నె శ్రీకాంత్, జిన్నారం మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఐనాపూర్‌లో పల్లా సతీమణి ప్రచారం



నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని ఐనాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ నాగమల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మెరుగు కృష్ణ, కాయిత ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ సాక్షిగా ఓటెయ్యాలి



నవతెలంగాణ - సిద్దిపేట

స్వార్థానికి పాటుపడే నేత మనకు చేటు
ప్రజల కోసం తపనపడే నాయకునికే ఓటు
వెలకట్ట లేనంత విలువ నీ ఓటు
అవినీతి నేతకు అది చేయాలి చేటు
ధన రాజకీయాన్ని దూరంగా పెట్టాలి
ఈరోజు నాది అని రుజువు చూపెట్టాలి
భారతావనుకున్న ఇంధనం యువతరం
ఉప్పొంగి చేయాలి ఎన్నికల సమరం
నమ్మించే నాయకుడికన్నా
నడిపించే నాయకుడే మిన్న
విలువైన శ్రమించే కష్టాన్ని నమ్ముకో
వెలకట్టలేని నీ ఓటును గెలిపించుకో
ఓటు అనే విల్లు ఎక్కుపెట్టి
గురు చూసి కొట్టాలి అవినీతిపై బాణం
ఎవరు ఏం చెప్పినా వింటూనే ఉండాలి
ఆత్మస్సాక్షిగా మాత్రమే ఓటు వేయాలి

- ఎం గంగోత్రి, తొమ్మిదో తరగతి, జెడ్పీహెచ్ఎస్, హవేలీఘనపూర్, మెదక్ జిల్లా, 9440021647.

బీజేపీ, కాంగ్రెస్ జూటామాటలు నమ్మి మోసపోవద్దు

- మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ



నవతెలంగాణ-రాయపోల్

బీజేపి, కాంగ్రెస్ పార్టీల జూటా మాటలు నమ్మి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు మరోసారి మోసపోవద్దని, రాబోయే ఎన్నికలలో గెలిచేది బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్ అని దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఉదయ్ పూర్, టెంకంపేట, రాంసాగర్, ముంగిస్‌పల్లి, ఆరేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప ఎన్నికలలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నో హామీలను ఇచ్చి తప్పుడు మాటలు చెప్పి ఎన్నికలలో గెలిచాడని ఇప్పటి వరకు ఏం చేసింది లేదని, నియోజకవర్గానికి ఏం తెచ్చింది లేదన్నారు. ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో రెండేడ్లు బండి, నిరుద్యోగ భృతి 3 వేలు, చేనేత బీడీ కార్మికులకు 3 వేల పెన్షన్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, నిరుద్యోగులకు మహిళలకు శిక్షణ కేంద్రాలు, దుబ్బాకకు రైలు సౌకర్యం, చేగుంట, మిరుదొడ్డి మండలంలో డిగ్రీ కాలేజీలు, పేదింటి బిడ్డలకు పుస్తే మెట్టేలు పట్టు వస్త్రాలు ఇస్తానని అధికారంలోకి వచ్చి ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కెసిఆర్ అంటేనే నమ్మకం భరోసా. మేనిఫెస్టోలో పెట్టని పథకాలను కూడా అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి,జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండలాధ్యక్షులు మున్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి, సర్పంచులు మౌలానా, సరోజనా హనుమంతు, సంధ్యారాణి గణేష్, స్వామి, కరుణాకర్, మౌనిక రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో జాప్యం తగదు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి ఆహ్మద్, రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి, సత్యనారాయణ, గజ్వేల్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు రవీందర్, సక్రియా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30న జరగబోయే తెలంగాణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి ఓటు హక్కు వినియోగించేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఫామ్ 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఒక నెల ముందే ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం పొందుతున్న సమయంలోనే పోస్టల్ బ్యాలెట్ కోసం వారి నుండి ఫామ్ 12 దరఖాస్తు పూర్తి చేసి తీసుకున్నారని తెలిపారు. వీరికి మళ్లీ శిక్షణ కేంద్రల్లో పోస్టల్ బ్యాలెట్ పంపిస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఓటు హక్కు ఉన్న సిబ్బందికి మాత్రమే కొన్ని చోట్ల శిక్షణ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్లు అందించారని, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి ఈ జిల్లాలో ఉన్నవారికి ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ అందలేదన్నారు. వీరికి మరి ఒక రోజు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఓపిఓలకు 25న, పిఓ, ఓపిఓలకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12 తీసుకొని ఇతర జిల్లాల ఉద్యోగులకు ఈ జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్నారు. ఎలాంటి జాప్యం జరిగిన ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కోల్పోతామని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొవాలని నాయకులు కోరారు.

గీతం అధ్యాపకుడికి 'అంతర్జాతీయ పత్ర సమీక్ష' అవకాశం



నవతెలంగాణ-పటాన్‌చెరు

అమెరికా (ఫ్లోరిడా)లోని గ్రేటర్ మయామిలో వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు సమర్పించిన పరిశోధనా పత్రాలను సమీక్షించడానికి గీతం అధ్యాపకుడికి అవకాశం లభించింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న డాక్టర్ హేమరాజు పొల్లాయి ఈ ప్రతిష్టాత్మక సదస్సు సమీక్షకుడిగా ఎంపికయ్యారు. డాక్టర్ హేమరాజు సీహెచ్ఎ పట్టాను మనదేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా పేరొందిన బెంగళూరులోని ఐఐఎస్సీ నుంచి పొందగా, పోస్ట్- డాక్ డిగ్రీని యూఎస్ఏలోని యూటా నుంచి పూర్తి చేశారు. అడ్వాన్స్ కాంపోజిట్ స్ట్రక్చర్స్ లాబొరేటరీ (ఏసీఎస్ఎల్), ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడలింగ్ లాబొరేటరీ (ఏఐ/ఎంఎల్) నుంచి పరిశో ధనా అనుభవాన్ని గడించారు. ఈ రంగంలో ఆయనకున్న అనుభ వాన్ని దృష్టిలో పెట్టుకుని విశ్వవ్యాప్త విద్యాధికులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు సమర్పించిన పరిశోధనా పత్రాలను సమీక్షించే గౌరవం డాక్టర్ హేమరాజుకు లభించింది.విశ్వవ్యాప్తంగా ఉన్న నిపుణులకు ఒకచోటకు చేర్చే లక్ష్యంతో 'పోటీ వాతావరణంలో ఇంజనీరింగ్, సెన్స్, కన్స్ట్రక్షన్, ఆపరేషన్స్ (భూమి-ఆకాశం 2024) 19వ ద్వైవార్షి అంతర్జాతీయ సదస్సు'ను అమెరికా (ఫ్లోరిడా)లోని గ్రేటర్ మయామిలో 2024 ఏప్రిల్ 15-18 తేదీలలో నిర్వహిస్తున్నారు. శాస్త్ర, సాంకేతిక, నిర్మాణం, భూమి, చంద్రుడు, అంగారక గ్రహం వెలుపల ఉన్న తీవ్ర వాతావరణాలపై అత్యాధునిక పురోగతిని వివిధ విభాగాల నిపుణులు ఈ సదస్సులో సమీక్షించనున్నారు. సివిల్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్, భూమి, అంతరిక్షం లోని తీవ్ర వాతావరణాలలో నెట్వర్కింగ్, జ్ఞానాన్ని పంచుకోవడానికి అసాధారణ వేదికగా ఈ సదస్సు ఉపకరించనుంది.డాక్టర్ హేమ రాజుకు లభించిన ఈ అరుదైన అవకాశం, గుర్తింపు, గౌరవాల పట్ల పలువురు గీతం ఉన్నతాధికారులు, సహోధ్యాపకులు హర్షం వెలిబుచ్చడంతో పాటు ఆయనను అభినందించారు.

కాటా శ్రీనివాస్‌గౌడ్ ముమ్మర ప్రచారం

- కాంగ్రెస్ శ్రేణులతో జనసంద్రమైన బొల్లారం





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం, జిన్నారం

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ బుధవారం బొల్లారం మున్సిపాల్టీలో మున్సిపాల్టీ ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో.. అలాగే జిన్నారంలో మండలం లోని సొలక్‌పల్లి, ఇమామ్‌నగర్, శివనగర్, రాళ్లకత్వ అందూరు మిజాజీ గూడెం, జగంపేట జిన్నారం కొడకంచితో పాటు వివిధ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేఎస్‌జీ యువసేన సభ్యులు, ఓటర్లు భారీ సంఖ్యలో రావడంతో ప్రచారం ప్రాంతం జనసంద్రమైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అందరికీ వివరించి తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి పాండు, బాచుపల్లి అరవింద్ రెడ్డి వారి బృందం 200 మందితో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమాల్లో ఐడీఏబొల్లారంలో వైస్ ప్రెసిడెంట్ కొత్వాల్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సంతోష లక్ష్మారెడ్డి, జనరల్ సెక్రటరీ మహేష్ రెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ మునీర్, యూత్ కాంగ్రెస్ ఇమ్రాన్, బషీర్, ఎన్ ఎస్ యుఐ ప్రెసిడెంట్ సోహైల్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ప్రవీణ్, జిన్నారంలో ఎంపీపీ రవీంద్ర గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు మద్ది వీరారెడ్డి, ఉమ్మడి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడిదల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న చెరకు రైతుల ధర్నా

- నేడు సీఎం సభ సందర్భంగా జహీరాబాద్ బంద్‌కు పిలుపు
- పరిస్థితులను చక్కబెట్టేందుకు అధికారుల ముమ్మర ప్రయత్నాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలో క్రషింగ్ ప్రారంభించకపోవడం.. బకాయి డబ్బులు చెల్లించకపో వడంతో ఆగ్రహానికి గురైన రైతులు గత మూడ్రోజులుగా పరిశ్రమ గేటు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. తమ సమస్యలకు పరిష్కారం లభించేంత వరకు ధర్నా కొనసాగుతుందని తేల్చి చెబుతున్నారు. అంతేకాకుండా నేడు(గురువారం) జహీరాబాద్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉండడంతో.. రైతులు తమను నిరసన తెలిపేలా జహీరాబాద్ బంద్‌కు పిలుపునిచ్చారు. దాంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ... గతంలో నిరసన తెలిపినప్పుడు మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్‌లు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించామన్నారు. అయితే అనంతరం పరిశ్రమలో కొత్త డైరెక్టర్లు నిర్వాహణా బాధ్యతలు తీసుకుని.. రూ.9 కోట్ల బకాయి డబ్బులు చెల్లించారు. అలాగే కరెంట్ బిల్లులను చెల్లించి కార్మికులను విధుల్లోకి చేర్చుకొని పనులు ప్రారంభించారు. అయితే ప్రభుత్వం తిరిగి మరో రూ.20 కోట్ల కరెంటు బిల్లులు చెల్లించాలని నూతన యజమాన్యానికి నోటీసులు పంపించింది. దాంతో కొత్త యాజమాన్యం కూడా నిర్వాహణా బాధ్యతలు తమతో కాదని స్పష్టం చేస్తున్నది. దాంతో క్రషింగ్ ప్రారంభించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కర్ణాటక, మహారాష్ట్ర చక్కర పరిశ్రమలకు చెరకును విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో జహీరాబాద్ పరిశ్రమ జోన్‌లోని చెరకును ఇతర రాష్ట్రాలకు విక్రయించొద్దని షుగర్ కేన్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు నిలివేస్తున్నారు. దాంతో ఆగ్రహానికి గురైన రైతులు ఆందోళన బాట పట్టారు. కాగా పరిశ్రమలో క్రషింగ్ ఎప్పుడు ప్రారంభిస్తారు? ఇతర ఫ్యాక్టరీలకు తరలిస్తే బాధ్యత ఎవరిది అన్న విషయంపై నేటి సభ దృష్ట్యా సీఎం కేసీఆర్ బహిరంగంగా ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ

రైతుల ఆందోళన శిబిరం వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు జంగం గోపి బృందం, బీజేపీ నాయకులు రాంచందర్ రాజానరసింహ బృందం మద్దతు ప్రకటించారు. నేటి బంద్‌కు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు.

అధికారుల్లో అలజడి..

జిల్లా పోలీసు యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు అదనపు బలగాలతో జహీరాబాద్ చేరుకొని కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఓపక్క రైతుల ఆందోళన.. వారికి ప్రతి పక్షాలు మద్దతు చెబుతుండడంతో.. అధికార పార్టీకి చెందిన నాయకులు సైతం సీఎం సభ కోసం పట్టుబట్టి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో నేటి సీఎం సభ సజావుగా జరుగుతుందా లేదా అని అందరిలో టెన్షన్ మొదలైంది.

మాయమాటలకు జగదేవపూర్ ప్రజలు మోసపోరు



నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని అంతాయిగూడ, మందాపూర్, పలుగు గడ్డ ,కొండాపూర్, దౌలాపూర్, గొల్లపల్లి, అల్లిరాజపేట, నిర్మల్ నగర్ గ్రామాలలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్ర అటవిఅభివృద్ధి సంస్థ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లక్ష మెజారిటీ ఖాయమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు దక్కవన్నారు. డిపాజిట్ల కోసం కాంగ్రెస్ బిజెపి పోటీ పడుతున్నాయని ఎద్దేవా చేశారు. గత 56 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. కాంగ్రెస్ హయాంలో స్కీములు స్కాములు తప్ప అభివృద్ధి సంక్షేమం శూన్యం అన్నారు. గత కాంగ్రెస్ హయాంలో యూరియా, డీఏపీలు దొరకక విత్తనాలు దొరకత కరెంటు లేక సాగునీరు లేక త్రాగునీరు లేక ఉద్యోగాల లేక రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. జగదేవపూర్ ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ బాలేశం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి ,ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ,సర్పంచ్ రాచర్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్ ,ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య ,ఉపసర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు మల్లేశం, మండల కో ఆప్షన్ ఎక్బల్, అలిరాజపేట ఎంపీటీసీ రమ్యరవి,రైతు మండలక్ కార్యదర్శి లోలాకర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ యాదగిరి పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకున్నది దామోదరే

- 50 ఏండ్లలో చేయని అభివృద్ధి పదేండ్లలో చేసి చూపించాం
- ఎన్నికల ప్రచారంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-మునిపల్లి

అందోల్‌కు పరిశ్రమలు రాకుండా మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ అడ్డుకున్నారని స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన మునిపల్లితోపాటు పెద్దలోడి, లింగంపల్లి, కంకోల్, బోడపల్లి, తక్కడపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అందుకే గత 2018 ఎన్నికల్లో స్థానికేతరులకు స్థానికేతరులకు స్థానం లేకుండా.. లోకల్ అనే నినాదంతో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి చేశానన్నారు. కానీ అందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పరిశ్రమలు తీసుకువస్తే మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపిం చారు. అలాగే మునిపల్లి మండలంలోని లింగంపల్లిలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్, జోగిపేటకు మరో పరిశ్రమలు వస్తే నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనుకుంటే వాటిని సైతం దామోదర్ అడ్డుకున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధి.. పదేళ్ల టిఆర్ఎస్ పాలన సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. ఆందోల్ అభివృద్ధికి విరోధకులుగా దామోదర్ తయారయ్యారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించి తీరుతామన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాయికుమార్, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- హుస్నాబాద్‌లో ఒక్కరికి రూ.50 వేల జరిమానా
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి తహసీల్దార్ రూ.50 వేల జరిమానా విధించినట్లు సిద్దిపేట సీపీ శ్వేతారెడ్డి తెలిపారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన జక్కని సాగర్ బెల్ట్ షాప్ నిర్వహించొద్దని తహసీల్దార్ ఎదుట ఇటీవల బైండోవర్ చేసిన ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఇంటి వద్ద అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుచుండగా హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ పట్టుకొని కేసు నమోదు చేసి హుస్నాబాద్ తహసీల్దార్ ముందు బైండ్ఓవర్ చేయగా విచారణ జరిపి రూ.50 వేల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధిస్తామని తెలుపగా, అందుకు సదరు వ్యక్తి రూ.50 వేల జరిమానా చెల్లించాడని తెలిపారు. బైండోవర్ చేసిన వ్యక్తులు సంవత్సరం వరకు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న నేరస్తులు మరియు చెడు ప్రవర్తన గలవారు రౌడీలు, కేడీలు, డిసీలు, సస్పెక్ట్ మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. వివిధ కేసులలో బైండోవర్ చేసిన వ్యక్తులు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరించారు.

మూడోసారి కేసీఆర్ సీఎం అవడం ఖాయం



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ అన్నారు. ఆయా పార్టీలు గారడీ చేసే మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అందోల్ మండలంలోని మసానిపల్లి, అందోల్ గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టారన్నారు. గతంలో కంటే ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు.గారడీలు చేసే కాంగ్రెస్, బిజేపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నారాయణ, లింగా గౌడ్, నాయకులు శేఖర్ గౌడ్, సాయి, నవీన్, నరేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

నిజాయితీగా ఓటేయండి

- డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ



నవతెలంగాణ-చిలిపిచేడ్

వచ్చే ఎన్నికల్లో ఎవరిని ప్రలోభాలకు గురిచేసిన వాటికి లొంగకుండా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేయాలని డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ సూచించారు. బుధవారం మండల కేంద్రం చిలిపిచెడ్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పిలుపుమేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా మంచిగా పాలించే వ్యక్తిని ఎన్నుకొని ఓటు వేయాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు నవంబర్ 30 న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పనిచేసే మంచి నాయకత్వాన్ని ఎంచుకొని నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ హేమాభార్గవి, ఎంపీడీవో శశిప్రభ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిమాత, అంగన్వాడీ టీచర్లు,పంచాయతీ సెక్రెటరీలు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ప్రజలే గెలిపిస్తారు



నవతెలంగాణ-కంగ్టి

నారాయణఖేడ్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో తాను చేసిన అభివృద్ధిని చూసి.. ఈ ఎన్నికల్లో ప్రజలే తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డితో కలిసి సిర్గాపూర్ మండలంలోని వాసర్, కంగ్టి మండలంలోని ఎనకేమూరి, బీంరా, తడ్కల్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంగ్టి, నారాయణఖేడ్ డబుల్ లైన్ రోడ్డు.. కంగ్టి-పిట్లం డబుల్ లైన్ రోడ్డు నిర్మాణాలతో పాటు.. రైతు వేదిక, గోదాం, గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ పరిపాలన చేశామన్నారు. కాబట్టి కారు గుర్తుకు ఓటేసి మరోమారు తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం విజయపాల్ రెడ్డి అనుచరులు బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిదంగా కల్హేర్ మండలంలో జెడ్పీటీసీగా పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్ రెడ్డి సుమారు యాభై మంది అనుచరులతో గులాబి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రంలో స్థానిక నాయకులు ఆంజనే యులు శేట్, వెంకట్రెడ్డిపటేల్, కృష్ణముదిరాజ్,అంజగౌడ్, పంతులు, జలీల్ సబ్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును గెలిపించండి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం, జిన్నారం

బీఎస్పీ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కవిత బుధవారం దాచారం, కిష్టయ్యపల్లి, చెట్ల పోతారం, గడ్డపోతారం, అల్లి నగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు గుర్తుపై ఓటేసి నీలం మధును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు సభ్యులు ఇంద్రసేనా, శివశంకర్వి, జయలక్ష్మి రాములు,మమతా భాస్కర్, ఎన్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు గడ్డపోతారం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సరిత శ్రీనివాస్, ఎస్ విజయలక్ష్మిబి నర్సింలు, రాములు, ఏ నగేష్, చక్రపాణి,సుధాకర్, బిక్షపతి,బాబు, దుర్గేష్, ఎస్ నాగేష్, బి యాదగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ముదిరాజ్ మహాసభ మద్దతు



నవతెలంగాణ-సిద్దిపేట: ముదిరాజులకు మత్స్యకార సొసైటీలు ఏర్పాటుచేసి మత్స్యకారులుగా గుర్తించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, బీ ఆర్ ఎస్ కే ముదిరాజ్ మహాసభ మద్దతు అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి అల్లుడు జగన్, జిల్లా అధ్యక్షుడు యామా ధర్మ ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ ముదిరాజ్ మహాసభ సభ్యులతో కలిసి రాష్ట్ర నాయకులు సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీశ్ రావుకు మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామన్నారు. ముదిరాజులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించి, ముదిరాజుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచిన బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటామన్నారు. మంత్రి హరీశ్ రావు అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ అన్ని కుల సంఘాలకు అండగా నిలిచారని తెలిపారు. సమావేశంలో ముదిరాజ్ మహా సభ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు మిద్దె రవి, గాడ్ చర్ల నాగరాజు, నాయిని శేఖర్, చెంది శ్రీనివాస్, తోట్ల పర్శరాములు, జిగురు రవి, జెట్టి రాజేశం, జీకూరి రవికిరణ్, ఇప్పు నాయుడు, రొంపల్లి నరేష్, యాట నరేష్, మల్యాల పవన్, కోడూరు వెంకట్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
గురువారం | 23-11-2023 | www.navatelangana.com

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

- మహోత్సవంలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచంలో తొలిసారిగా త్రీడీ రోబోటిక్ టెక్నాలజీతో నిర్మించిన శ్రీపాద కార్యసిద్ధేశ్వర స్వామి దేవాలయం సిద్దిపేటకు మణిహారంగా మారనుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేటలోని చర్విత మెడోస్‌లో త్రీడీ రోబోటిక్ టెక్నాలజీతో నిర్మించిన శ్రీపాద కార్య సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి హాజరైన మంత్రికి చర్విత సీఎండి జీడిపల్లి హరికృష్ణ దంపతులతో పాటు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేవాలయాన్ని నిర్మించడం సంతోషకరమన్నారు. శ్రీపాద కార్య సిద్ధేశ్వర స్వామి దేవాలయం భక్తుల పాలిట కల్పతరువు కానుందన్నారు. సిద్దిపేట ప్రజా చైతన్యానికే కాకుండా ఆధ్యాత్మికతకు కూడా ప్రధాన కేంద్రమన్నారు. ప్రపంచంలో తొలిసారిగా త్రీడీ టెక్నాలజీతో దేవాలయాన్ని నిర్మించి సిద్దిపేట ఘనతను మరోసారి ప్రపంచానికి చాటారని చర్విత మెడోస్ సిఎండి జీడిపల్లి హరికృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా చర్విత మెడోస్ సిఎండి జీడిపల్లి హరికృష్ణ దేవాలయ నిర్మాణం గురించి మంత్రికి వివరించారు. హేరంబ గణపతి ఆలయం మోదుక ఆకారంలో, భువనేశ్వరి అమ్మవారి ఆలయం తామర మొగ్గ ఆకారంలో, శ్రీపాద కార్య సిద్ధేశ్వర స్వామి గర్భాలయం చతురస్రాకారంలో నిర్మించినట్టు వివరించారు. కల్పవృక్ష ఛాయా శ్రీపాద శ్రీవల్లభ దత్తక్షేత్రం వ్యవస్థాపకులు కుప్పా శ్రీపాద శర్మ మంత్రి హరీశ్‌రావును శాలువాతో సత్కరించారు. అనంతరం నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ



పూర్వ ప్రధాన అర్చకులు, ప్రముఖ వేద పండితులు జోషి చంద్రకాంత్ శర్మ నేతృత్వంలో వేద పండితులు వేమూరి త్రినాథ శర్మ, పోగులకొండ ధనుంజయ శర్మ నందిభట్ల శ్రీనివాస శర్మ, శనగవరపు శర్మ, కృష్ణమూర్తి సుబ్రమణ్య శర్మ, గోవర్ధనం చైతన్య ఆచార్యులు వేదమంత్రాలతో మంత్రిని ఆశీర్వదించారు. అప్పాజ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, సింప్లీ ఫోర్జ్ త్రీడీ కాంక్రీట్ క్రియేషన్స్ లిమిటెడ్ ప్రతినిధులు, భూదాతలు చీటీ కోటేశ్వరరావు, జూకంటి హనుమంతరావు, వెన్నమనేని దామోదరరావు, జీడిపల్లి నర్సింగ్ రావు, జీడిపల్లి దామోదర్ రావులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

నవతెలంగాణ-జగదేవపూర్



గజ్వేల్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు బుధవారం మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారన్నారు. బ్రహ్మదేవుడు దిగివచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కార్యకర్తల వైపు నిలిచిందని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవడానికి ప్రతీ కార్యకర్త సైనికుల పనిచేస్తూ గెలుపు తీరాన్ని చేరుకోబోతున్నారని అన్నారు.

హ్యాట్రిక్ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-ములుగు



కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని మెదక్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని మదన దుర్గమ్మ ఆలయంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వాలని ముడుపులు కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ సారె అవుతారని బట్టు అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో రైతులు ఎక్కువ సంతోషంగా ఉన్నారని ప్రతి గడపగడపకు కేసీఆర్ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు కాంగ్రెస్ పాలనలో రైతు నవ్విన రోజు లేదని ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులకు కష్టాలు తప్పవని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని ఈ 50 సంవత్సరాల ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ టిఆర్ఎస్ కి ఓటేసి గెలిపించాలని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తీర్చిన సోనియా గాంధీ

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ప్రజల చిరకాల కోరిక సోనియా గాంధీ తీర్చారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా ఇద్దామని అన్నారు. బుధవారం మండలంలోని వర్దరాజ్ పల్లి,గోవర్ధనగిరి,మధిర గ్రామం చిన్న ముత్యంపేట,పెద్ద మసాన్ పల్లి,మధిర గ్రామం వడ్డెర కాలనీ, బండారు పల్లి,రాంపూర్, తొగుట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం 120 రోజులు నియోజకవర్గంలో పాదయాత్ర చేశానన్నారు. సోనియాగాంధీ



రుణం తీర్చుకునేందుకు ఒక్కసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, చేయి గుర్తుపై ఓటు వేద్దామని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్య క్షుడు అక్కం స్వామి,నాయకులు మహిపాల్ రెడ్డి,రేపాక తిరు పతి,భూపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,రవీందర్,నర్సిం లు,నాయకులు కార్యకర్తలు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గౌడన్నల పాలిట శాపం పొన్నం

- కులం పేరిట రాజకీయాలు వద్దు
- సౌమ్యుడైన సతీష్ కుమార్‌ను గెలిపించుకుందాం

నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ నియోజకవర్గ గౌడన్నలంతా నా వెంటే ఉన్నారని గౌడ కులస్తులను మభ్యపెడుతున్న పొన్నం ప్రభాకర్ మాటలు గౌడన్నలు నమ్మొద్దని, ఎన్నికల తర్వాత తట్టాబుట్ట సర్దుకొని కరీంనగర్ వెళ్లిపోతారని బీఆర్ఎస్ గౌడ జేఏసీ, అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం అన్నారు. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో వందలాది మంది గౌడన్నలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఏనాడు హుస్నాబాద్ గౌడన్నల బాగోగులు చూడలేదని, అలాంటి ప్రభాకర్ ఈనాడు గౌడన్నలంతా నా వెంటే అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అసలు నువ్వు కాంగ్రెస్ నుంచి టికెట్ తెచ్చుకున్నావా లేదంటే, గౌడ సంఘం నుంచి టికెట్ తెచ్చుకున్నావా చెప్పాలన్నారు. గౌడ కులం పేరుతో టికెట్ తెచ్చుకొని కులస్తులను మోసం చేస్తున్నావని ఆరోపించారు. కులం పేరుతో గౌడన్నల మధ్య చిచ్చుపెట్టి, పబ్బం గడుపుతున్నాడని, పొన్నం ప్రభాకర్ కు ఓటమి తప్పదని, తట్టాబుట్ట సర్దుకొని కరీంనగర్ పారిపోతాడని తెలియజేశారు. గౌడ బాంధవులు ఓపికతో ఉండాలని, వర్గాలుగా ఏర్పడి గొడవలు పెట్టుకోవద్దని తెలియజేశారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన ప్రతి గౌడన్నకు పింఛన్ ఇస్తోందని, మరి కాంగ్రెస్ లో ఎంపీగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల కోసం ఎలాంటి పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు.బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌ను గెలిపిస్తే గౌడన్నలకు ఎంతో మేలు జరగడమే కాకుండా, అన్ని వర్గాల ప్రజలు బాగుపడతారని, గౌడన్నలంతా సతీష్ కుమార్ గెలుపు కోసం, ఇతర కులాలను కూడా కలుపుకొని మెజారిటీ తీసుకువచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గౌడ రాష్ట్ర మహిళా విభాగ చైర్మన్ పూదరి రాజేశ్వరి గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ గౌడ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అనురాధ, కోహెడ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి గౌడ్, గౌడ సంఘం కోహెడ అధ్యక్షులు పరశురామ్ గౌడ్, చిగురుమామిడి బీఆర్ఎస్ గౌడ సంఘం అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్, మల్లంపల్లి సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్, శ్యామసుందర్ గౌడ్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యం అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కుకునూర్ పల్లి మండలం కోనాయిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మిట్టపల్లి వసంతా రుషి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో సీఎం కెసిఆర్ కి లక్ష మెజారిటీ ఖాయం అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రుషి , ఉప సర్పంచ్ పిట్ల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మయ్య, కో ఆప్షన్ మెంబర్



ఉప్పు ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు, సాయి రెడ్డి, దేవానందం, నరేష్ యాదవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు

స్థానికేతరులను ఎన్నికల్లో తరిమికొట్టాలి

- మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్

నవతెలంగాణ-చేర్యాల

స్థానికేతరులను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో బుధవారం రాజలింగంగౌడ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేర్యాల ప్రాంతం కీలకపాత్ర పోషించిందని, చైతన్యం గల చేర్యాల ప్రాంతంలో స్థానికులైన ఎమ్మెల్యే అభ్యర్థులు లేరా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. గత 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వ్యక్తిని తానని, సమితి ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొంది చేర్యాల ప్రాంతానికి సేవలు అందించానని గుర్తు చేశారు. 2014 సంవత్సరంలో సీఎం కేసీఆర్ తమకు పదవీపరంగా న్యాయం చేస్తానని చెప్పడంతో బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. ఇంతవరకు తమను గుర్తించకుండా కాలయాపన చేశారని, విసుగు చెంది తన మాతృ పార్టీ అయిన కాంగ్రెస్‌లో మంగళవారం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరడం జరిగిందని తెలిపారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాల ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థులు అర్హులు లేరా, స్థానికేతరులకు సీఎం కేసీఆర్ చోటు కల్పిస్తూ నియోజకవర్గం ను దోచుకుంటున్నారని అన్నారు. స్థానికేతరులను తరిమికొట్టాలని సూచించారు. మంత్రిగా, పీ సి సి అధ్యక్షులు గా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ ని వీడి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం తో జనగామ ప్రాంతం మీద ప్రేమ లేదని తెలిసిపోయి0దని తెలిపారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరికొండల్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, సందుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి చిరునామా సీఎం కేసీఆర్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రావడమే ఇక్కడి అదృష్టమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పదోవార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం అన్నారు. బుధవారం వార్డులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీ, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో 70 ఏళ్ల ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో గతుకుల గజ్వేల్‌గా ఉన్న ప్రాంతాన్ని బతుకుల గజ్వేల్‌గా మార్చారన్నారు. వేల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేసి అభివృద్ధిలో రాజీ పడకుండా ముందుకు వెళ



న్నారని అన్నారు. మూడోసారి గజ్వేల్ ఎమ్మెల్యే రాష్ట్ర సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ నెల 30న గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి లక్ష మెజారిటీతో సీఎం కేసీఆర్ ను గెలిపించుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి రాజు, బండిఅరుణ్, నర్సింలు, యాదగిరి, రమేష్, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో రాష్ట్రాభివృద్ధి

నవతెలంగాణ-మునిపల్లి

ఆరు గ్యారంటీల పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మండలంలోని పెద్దలోడి గార్లపల్లి చీలపల్లి, తాటిపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల



ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పదేండ్లలో అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మీర్ ఇలాల్ రజియోద్దీన్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సతీష్ కుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

Format C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal cases:

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs Union Of India & Anr,)

Name and address of Candidate	:	**NEELAM @ NILAM MADHU**
Name of Political Party	:	**BAHUJAN SAMAJ PARTY**
Name of Election	:	**General Legislative Assembly Election 2023**
Name of Constituency	:	**040- PATANCHERU**

I NEELAM @ NILAM MADHU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases

Sl. No.	Name of the court	Case no. and dated	Status of case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)	
1.	Hon'ble JFCM at Sangareddy	FIR No 477/2023 PS - Ameenpur	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission
2.	Hon'ble JFCM at Sangareddy	FIR No 691/2023 PS - Patancheru	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way - 65 firing Crackers.
3.	Hon'ble JFCM at Sangareddy	FIR No 85/2023 PS - Jinnaram	Investigation stage	Section 147, 148, 109, 452, 324, 306/511 r/w Section 149 of IPC	Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences.
4.	Hon'ble JFCM at Sangareddy	FIR No 284/2023 PS - Patancheru	Investigation stage	Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC	Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved
5.	Hon'ble JFCM at Sangareddy	FIR No 191/2023 PS - Patancheru	Investigation stage	Section 188, 290 of IPC and Section 3 of PDPP Act	For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic
6.	Hon'ble JFCM at Sangareddy	FIR No 192/2023 PS - Patancheru	Investigation stage	Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC	Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur
7.	Hon'ble JFCM at Sangareddy	FIR No 338/2022 PS - Patancheru	Investigation stage	Section 420, 406, 120B, 447 of IPC	Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu
8.	Hon'ble JFCM at Sangareddy	FIR No 149/2022 PS - Patancheru	Investigation stage	Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC	Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu.
9.	Hon'ble JFCM at Sangareddy	FIR No 687/2021 PS - Patancheru	Investigation stage	Section 420 of IPC	Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him"
10.	Hon'ble JFCM at Sangareddy	FIR NO 376/2021 PS - Patancheru	Investigation stage	Section 447, 427, 504 & 506 of IPC	Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions

(B) Details about cases of conviction for criminal offeces

Sl. No.	Name of the court and Date(s) of order(s)	Descriiption of offence(s) & Punishment imposed	Maximum punishment imposed
	Nil	Nil	Nil

భేల్‌లో మల్లికార్జున్ ముమ్మర ప్రచారం..

నవతెలంగాణ-రామచంద్రాపురం



నవరత్న కంపెనీల్లో ఒకటైన రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో పటాన్చెరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్ బుధ వారం ప్రచారాన్ని నిర్వహించారు. పరిశ్రమ గేటు వద్ద కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మిక పక్ష పాతిగా పేరొందిన తనను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గెలిస్తే..కార్మిక వర్గానికి అన్ని రకాల సౌలభ్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సంద ర్భంగా మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి సాయిలు, బి రామచందర్, ఎం యాదగిరి, అశోక్, సురేష్, చంద్రయ్య రమేష్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్ : పటాన్‌చెరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లికార్జున్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి కోరారు. ఈ మేరకు అమీన్పూర్ మున్సిపాల్టీ మరియు పటేల్‌గూడ పరి ధిలోని సిద్ధార్థ కాలనీ నందన్ ఫాన్స్, వివిధ కాలనీల్లో బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో కార్మిక సమస్యల కోసం ఎన్నో ఏండ్లుగా పోరాటం చేస్తూ ఈ ప్రాంత సమస్యలపై అవగాహన కలిగి ఉన్న మల్లికార్జున్‌ను గెలిపి స్తే.. ప్రజా సమస్యల కోసం పోరాడుతాడన్నారు. ఈ ప్రచార కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నాయకులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDL DISTICT JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
I.A No. 47 Of 2022
IN
O.S No. 530 Of 2022

Between:
Smt.N.Amaravathi,
....Petitioner/Plaintiff,
AND
Smt.Jananamma & Others,
.....Respondents /Defendants

To,
1.Smt.Jananamma,D/o.Late. Tirmani Mallaiah W/o.M.Narasimha, Aged about 38 years,Occ: Household,R/o.Nawabpet (V),and (M), Ranga Reddy District.
2.Smt.Krishnaveni,D/o.Late. Tirmani Mallaiah W/o.M.Narasimha, Aged about 35 years, Occ: Household, R/o.R/o. Nawabpet (V),and (M), Ranga Reddy District.
3.Smt.Tirumani Savitri amma, W/o. Tirumani Ramulu, Aged about 62 years, Occ: Household, R/o. Jawada(V),Shankerpally (M),Ranga Reddy District ....Resp./Resp /Defendants
4.Smt.Sunchu Padma, W/o. Sathaiah @ Satya narayana, Aged about 46 years, Occ: House hold, R/o.H.No.7-4, S.N. Colony, Rama chandra puram,Sanga Reddy Dist ...Resp/Prop.D4

Madam,
Please take notice that the plaintiff filed above I.A. to implead the proposed defendant No.4 (Smt. Sunchu Padma) in the above suit. The above suit is posted to **29-11-2023 at 10:30 A.M.** for your notice, if you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
KASOJU YADAGIRI (AP3045/95)
ADVOCATE
Sri Sai Nilayam, 9-1-33/ 29/A,
Langer house, Hyderabad-8.
Cell:9848827443

కాంగ్రెస్‌లో చేరిన జాకీర్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల బీఆర్ఎస్ నాయకుడు అక్సనిపల్లికి చెందిన జాకీర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి దామోదర ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చినట్టు జాకీర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
OS NO 18 OF 2020

BETWEEN:
B. Sreelatha & another,
...Plaintiff.
AND
S. Jalandhar & Others
...Defendants.

TO,
S. Jalandhar S/O Kistaiah, Age: 54 years, Occ: RTC Employee, R/o Q.NO: 844/B, BHEL Township, Ramachandrapuram (T&M), SangaReddy District. D.no1

Sir,
Take notice that, the Plaintiff filed the above suit against you and others for cancellation of Regd documents and perpetual injunction, the same is posted to 27-12-2023 for your appearance with objection if any.

Therefore make it convenient to be present on 27-12-2023 at 10.30 AM, before the Hon'ble court, failing which the matter will be decided in your absence, Hence this notice.

(BY ORDER OF THE COURT)
M. VENKATALAH
Advocate,
3-50, R.C, Puram (T&M).
SangaReddy Dist.
Cell: 9912277082.

నేడు జహీరాబాద్‌కు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేటి(గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు జహీరాబాద్ పట్టణానికి రానున్నారని ఎమ్మెల్యే మాణిక్యరావు తెలిపారు. సభ ఏర్పాట్లను బుధవారం పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని సభను దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ దేవి ప్రసాద్, నాయకులు గుండప్ప, బాబి తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ



ముఖ్యమంత్రి సభలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ తెలిపారు. ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అశోక్ కుమార్, జహీరాబాద్ డిఎస్పి రఘు, సీఐ రాజు, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత మహేందర్‌రెడ్డికి లేదు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి గుండ్ల మహేందర్‌రెడ్డికి లేదని కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య అన్నారు. కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. బీఎస్పీ పార్టీ అభ్యర్థి నుంచి ఎన్ని డబ్బులు తీసుకుని.. ఇలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని లేని యెడల ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ కాలనీకి చెందిన మోతీ తవిటమ(54) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఆమెది రెక్కాడితే గానీ డొక్కాడని దుస్థితి. మృతురాలి కూతురు ఓ కంపెనీలో పని చేసుకుని తల్లిని చూసు కునేది. ఈ నేపథ్యంలో అంతక్రియలకు కూడా డబ్బు లేకపోవడంతో.. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. దాంతో మృతురాలి కుటుంబ సభ్యులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని దొబ్బకుంటలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎం మిషన్ల నమూనాతో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే జరుగుతుందన్నారు. కాబట్టి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి హైదరాబాద్ చైర్ పర్సన్ అనిత నాయక్, వైస్ ఎంపీపీ రామ చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,సర్పంచులు శ్రీధర్ రెడ్డి,శివ లీలజగదీశ్వర్, షఫీ, నర్సింలు, రాములు,మల్లగౌడ్,నాగేష్, నాగయ్య,రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళాసంఘం మాజీ సర్పంచ్ భర్త కుప్నాగారం వీర్‌శెట్టి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు మీర్ ఇలాల్ రజీ యుద్దీన్ (అసత్ పటేల్) కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగన్నగారి సతీ ష్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు తాటిపల్లి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్య ంలో బుధవారం ఆయన తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

అల్లావుద్దీన్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలో పలు గ్రామాల్లో బీఎస్పీ అభ్యర్థి అల్లావుద్దీన్ బుధ వారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలను మోసం చేశాయన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు 24 సీట్లు ఇచ్చి.. మొండి చేయి చూపారన్నారు. కాబట్టి ఆ పార్టీల మాయమాటలు నమ్మకుండా.. బీఎస్పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ పండరి హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు

- అబద్దాల పునాదులపై ఆ పార్టీలు పబ్బం గడపుతున్నాయి
- మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శలు
- కొత్త ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు



నవతెలంగాణ-మిరుదొడ్డి

స్వార్థ రాజకీయాలతో అబద్దాల పునాదుల మీద కాంగ్రెస్, బీజేపీ పబ్బం గడుపుతున్నాయని రాష్ట్ర ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మిరదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బుధవారం మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో నిర్వహించారు. కొత్త బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు పట్టా భూములుగా హక్కు కల్పిస్తామన్నారు. బోరు బావులకు మీటర్లు బిగించకపోవడంతోనే తెలంగాణ రాష్ట్రానికి రూ.25 కోట్లను మంజూరు చేయలేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలపడం ఎందుకు నిదర్శనమన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సైతం బోరుబావులకు మీటర్లు బిగించారన్నారు. బీడీ కార్మికుల జీవనోపాధి కోల్పోయేలా బీజేపీ 5 శాతం జీఎస్టీ, కాంగ్రెస్ బీడీ కట్టలపై పుర్రె గుర్తు ఏర్పాటు చేసిందన్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానం సైతం వేసవిలో కూడా వెళ్లి వాగు జీవ ధాంగా మారుతుందని ఎప్పుడు చెప్పలేదన్నారు. అన్న దాతలకు వెన్నుదనుగా టీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని, అక్కడ కేసీఆర్ గెలవదానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. కొత్త ఏడాది జనవరి నుండి రేషన్ మీద పాత సోనా మసూరి సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు. నూకలు బుక్కుమన్న బీజేపీకి నూకలు లేకుండా చేయాలన్నారు. దుబ్బాక రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అంటే నేడు పోదాం పద బిడ్డ సర్కారు దవాఖానకు అంటున్నారని తెలిపారు. రుణమాఫీ ఒక్క రూపాయి ఆపమని, జనవరిలో మొత్తం రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్రం నిధులు ఇవ్వడంలో వివక్ష చూపిస్తున్నదన్నారు. అందుకే కొంత సమస్య వచ్చిందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి , జీడిపల్లి రవి, ఆత్మ కమిటీ చైర్మెన్ భాస్కరాచారి, ఎంపీపీ సాయిలు, జడ్పీటిసి లక్ష్మీ లింగం, నాయకులు కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కైలాస్, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, శ్రీరాములు, సురేష్, మురళి వెంకట్ రెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే నా ధ్యేయం



నవతెలంగాణ-సదాశివపేట

నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసమే పాటు పడతానని.. ప్రజా శ్రేయస్సే తన ధ్యేయమని సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని 23,24,22,8,21,5 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్‌తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పిదోవ పట్టిస్తున్నారని వాటిని నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నదని.. కాబట్టి మూడవసారి ఆయన్ను ముఖ్యమంత్రిగా గెలిపించా లన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు చిల మల్లన్న, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, ఆయా వార్డుల కౌన్సిలర్‌లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి ,చౌదరి ప్రకాష్, శివ, శ్రీనివాస్, వడ్ల మహేశ్వరి వీరేశం, రేష్మముబిన్, సమీ, నసీర్, కలీం పటేల్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో 'ఛాయ్.. ఛాయ్'

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ తరపున ఆయన సతీమణి పద్మావతి బుధవారం ఆందోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా మెయిన్ రోడ్డుపై ఉన్న ఛాయ్ దుకాణంలో.. ఛాయ్ కాస్తూ అందరిని ఆకర్షించారు. ఇంటింటికి తిరుగుతూ.. తన భర్తకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నేడు పటాన్‌చెరులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- లక్షా యాభై వేల మందితో జన సమీకరణ
- పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేటి(గురువారం) సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని ఎల్లంకి కళాశాల సమీపంలో గల ఎస్సార్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని నలుమూలల నుంచి 1,50,000కు పైగా కార్యకర్తలు సభకు హాజరు కాబోతున్నారు. బుధవారం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో సభ ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే వివరించారు. పటాన్‌చెరు నియోజ కవర్గం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నికల ప్రచార సభను నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజ కవర్గాన్ని రూ.9వేల కోట్లతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. 2018లో పటాన్‌చెరు ఎన్నికల ప్రచార సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన నాలుగు హామీలను పూర్తి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సీఎస్ఆర్, సొంత నిధులతో పాఠశాలల భవనాలు, విగ్రహాలు, గుడులు, మసీదులు, చర్చిలు ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిం చామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన సభకు హాజరైన సందర్భంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్, పాలిటెక్నిక్ కళాశాల జీవోలు విడుదల కావడంతోపాటు కార్యాలయాల ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నయన్నారు. ప్రతీ కార్యకర్త సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నందీశ్వర్ గౌడ్.. పెద్దరికం కాపాడుకోండి..

పటాన్ చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ పెద్దరికం కాపాడుకోవాలని, వ్యక్తిగత దూషణలు మాను కోకపోతే ఆయనకే నష్టమని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు పద్ధతిగా పని చేయాలని, నేను మాట్లాడటం ప్రారంభిస్తే పదాల అర్థాల కోసం డిక్షనరీలు వెతుక్కోవాలని హెచ్చరించారు. ప్రజాస్వా మ్యంలో ఎవరైనా పోటీ చేయవచ్చని, ప్రజలు ఆదరిస్తేనే ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడతారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సొంత గూటికి అమీన్పూర్ కౌన్సిలర్ మల్లేష్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇటీవల పార్టీ మారిన అమీన్పూర్ మున్సిపాల్టీ 19 వార్డు కౌన్సిలర్ సదువుల మల్లేష్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు భారీ మెజారిటీ అందించేందుకు కృషి చేస్తానని మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, నాయకులు సపానదేవ్, మాణిక్య ప్రభు, రావచంద్రారెడ్డి, శీనయ్య తదితరులు పాల్గొన్నారు

గంగారంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ అందిస్తామన్నారు. ఏడాదికి రూ.15000 రైతులకు సాయం అందజేస్తావ న్నారు. కాబట్టి చేతి గుర్తుకు ఓటు వేసి జగ్గారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకౌంటెంట్ కావలెను

నవతెలంగాణ దినపత్రిక మెదక్ రీజియన్ పరిదిలో సంగారెడ్డి జిల్లా కేంద్రములో అకౌంటెంట్ గా పని చేయుటకు అర్హత కలిగిన వారు కావలెను.

అర్హత:- B.Com, డిగ్రీ కోర్స్

ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌లను సంప్రదించగలరు

సెల్: 9490098710, 6300545218.

అడ్రస్:- వీరభద్రనగర్, కొత్తబస్టాండ్ ఎదురుగా సుందరయ్య భవన్ ప్రక్కన సంగారెడ్డి

హరీశ్‌రావు మెజార్టీతో ప్రతి పక్షాల డిపాజిట్ గల్లంతు ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీతో ప్రతి పక్షాల డిపాజిట్ గల్లంతు ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్మెట, అప్పలాయ చెరువు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సోసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి,జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు ఎం.డీ.అజీజ్ పాషా, గట్టు మల్లవ్వ, ఉపసర్పంచ్లు కుమార్, సాయిరెడ్డి, ఎంపీటీసీ శనిగరం బాబు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎం.డీ.రహీం, నాయకులు రాంచంద్రా రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, మహిపాల్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోవిందారం రవి, రంగు రాజు గౌడ్, నార్లపురం రాంమోహన్, నాయిని రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అనంతం, గట్టు శ్రీనివాస్, గట్టు మహేష్, నాయకురాలు గుడికందుల పద్మ, రాములమ్మ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ విజయానికి లక్ష మెజారిటీయే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచా రంలో ముందుకు వెళుతున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ కారు గుర్తును చూపిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి గజ్వేల్ నియోజకవర్గం నుండి సీఎం కేసీఆర్ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేషం, శ్రీరాం మల్లేష్, కన్నాయదవ్, గుండు మల్లేశం, శ్రీరాం కృష్ణ, ఎల్ల మల్లేశం, బాబు, ఖాసీం, షరీప్, వెంకట్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శంగా ఉంచాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. బుధవారం వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ రాష్ట్రానికి ఆదర్శవంతంగా ఉండేలా తీర్చి దిద్దారన్నారు. 70 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గజ్వే ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. రోడ్లు, భవనాలు అనే తేడా లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను ప్రజల కోసం చెరువలో ఉంచారన్నారు. 15వ వార్డులో అండర్ డ్రైనేజీ పూర్తి కావడంతో సిసి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. నాయకులు కుర్రె సాయి రెడ్డి, తుమ్మ నరసింహులు, మామిడి నరేష్, కుర్రే మహేందర్ రెడ్డి, మామిడి సురేష్, కుర్రె కరుణాకర్, మర్రి స్వామి, బెదిరమైన కుమార్, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల వెంకటేశం, బోయిని యాద య్య, కొంగాల వేణు, కోణమైన రమేష్, పాసికంటి శ్రీనివాస్, ఆడెపు నాగరాజు, ఎల్లస్వామి, జంగాపల్లి మధు, పూదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం విస్మరించిన పార్టీలను ఓడిద్దాం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలకు ఎన్నికల హామీలలో మరిచిన పార్టీలను ఓడించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల స్థితిగతులు ఆధ్యాయనానికి ఎస్సీ కమిషన్ వేయాలని పేర్కొన్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు డిబిఎఫ్ రూపొందించిన దళిత మ్యానిపేస్టో కరపత్రాలను మండల కేంద్రంలో విడుదల చేశమన్నారు. తరతరాలుగా అంటరానితరం కుల వివక్ష, అణిచివేత, దోపిడీ పీడనకు గురవుతున్నారు. నాణ్యమైన విద్య,ఉద్యోగం వైద్యానికి, భూమి ఉపాధి సంపదకు రాజకీయ ప్రాతినిధ్యనికి దూరంగా నెట్టివేయబడ్డయన్నారు. దళితుల సంక్షేమం,అభివృద్ధి రక్షణ లకు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వుంటమన్నారు. దళిత సాధాకారతకు సాధించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వలేదన్నారు. స్వేచ్ఛ సమానత్వన్ని, సోదర భావాన్ని అందించిన భారత రాజ్యాంగ రక్షణకు కట్టుబడి వుండాలన్నారు.రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధమైన విధానాలను అమలు చేయబోమని రాజ్యాంగాన్ని మార్చబోమని హామీ ఇవ్వాలన్నారు. చట్టబద్ధ రక్షణలు, హక్కులు తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ గజ్వేల్ నియోజకవర్గం పార్టీ నాయకులు ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్లో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్లకు చోటు లేదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. రైతుబీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి అనేక పథకాలు రాబోతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త సీఎం కేసీఆర్ విజయానికి నడుం బిగిస్తున్నట్లు చెప్పారు.

సోషల్ మీడియాలో చిన్నారుల హల్‌చల్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ముక్కు పచ్చలారని చిన్నారులు ఓటు విలువ గురించి వినూత్నంగా తెలిపారు. వారు చదువుకునే పలుకలపై అమూల్యమైన సందేశాన్ని ప్రజలకు అందించారు. ఓటు విలువ తెలిపే విధానాన్ని చూసినవారు ముక్కుపై వేలేసుకుంటున్నారు. ఈ సంఘటన ఎక్కడ జరిగిందో తెలియదుగానీ గజ్వేల్ నియోజకవర్గంలో ఈ బుడతడిల ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిపోయింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం వరకు అన్ని పార్టీలవారు ఈ ఫోటోలు షేర్ చేసుకోవడం కనిపించింది. గజ్వేల్‌లో రేవంత్ రెడ్డి సభ ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజీగా ఉన్న ఈ ఫోటోను అన్ని వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేస్తున్నారు. కొంతమంది యువకులైతే వాట్సాప్ స్టేటస్ గా కూడా పెట్టుకున్నారు. మద్యం డబ్బుకు ఓటు అమ్మ వద్దు మీరు వేసే ఓటు పై మా చిన్నారుల భవిష్యత్తు ఆధారపడి ఉంది అని వారు చదువుకునే పలకలపై రాసి విన్నుగ్నంగా వారి తల్లిదండ్రులు ఫోటో తీసి పెట్టారు. చిన్నారుల పనితీరును చూసి ప్రతి ఒక్కరు కామెంట్ రూపంలో సూపర్ అంటూ, కొందరు దండం పెడుతూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ ఎన్నికల దృశ్య ఈ బుడతడిలా ఫోటో గజ్వేల్ నియోజకవర్గంలో చక్కెర కొడుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ, స్వతంత్ర, ఎమ్మెల్యే అభ్యర్థులు వీరి ఫోటోలు వాడుకుంటున్నారు. చిన్నారులు చెప్పింది నూటికి నూరు శాతం నిజమని గజ్వేల్ నియోజకవర్గం రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు, శాస్త్రవేత్తలు, అధికారులు, అనధికారులు, సపోర్ట్ చేయడం కనిపించింది.

జిల్లాస్థాయి సీనియర్ ఉమెన్ కబడ్డీ సెలక్షన్స్

SIDDIPET DISTRICT KABADDI ASSOCIATION

నవతెలంగాణ-గజ్వేల్ : ఈ నెల 26వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా స్థాయి సీనియర్ ఉమెన్ కబడ్డీ సెలక్షన్స్ గజ్వేల్ ఐవోసీ బిల్డింగ్ వెనకాల గ్రౌండ్‌లో ప్రారంభం అవుతుందని ప్రధాన కార్యదర్శి శివకుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామన్నారు. ఆధార్ కార్డు, పాస్‌ఫొటోతో హాజరు కావాలని కోరారు. సిద్దిపేట జిల్లా స్థాయిలో ఎంపికైన మహిళా కబడ్డీ క్రీడాకారులు డిసెంబర్ 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 10వ తేదీ నుండి పంజాబ్ రాష్ట్రం లాగ్రిన్ టెక్నో యూనివర్సిటీలో జరుగబోయే జాతీయ స్థాయి సీనియర్ ఉమెన్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ , సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్ తెలిపారు. ఆసక్తి గల సిద్దిపేట జిల్లా కబడ్డీ మహిళా క్రిడాకారులకు మంచి అవకాశం అని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఎంపికలు మహిళా కబడ్డీ క్రీడాకారులకు మాత్రమే ఉంటుందన్నారు. 709308527 3లో సంప్రదించాలన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-నంగునూరు

ఆరు గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని వెంకటాపూర్, అంక్షాపూర్, నాగరాజు పల్లి, ఖానాపూర్ తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరితో కలిసి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్ రెండు దఫాలుగా అధికారానికి చేపట్టినా ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు తప్పట శంకర్, ఎనగందుల యాదగిరి, నితిన్, ఆచ్చిన సత్తయ్య, మస్త్యాల యాదగిరి, చెలికాని యాదగిరి యాదవ్, సాదుల పవన్, అనరాజు నాగరాజు, రాగుల క్రిష్ణ, జంగిటి శ్రీనివాస్, బాగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలన్నీ ఏకమైనా కేసీఆర్‌దే విజయం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైనా గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌దే విజయమని ఉడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడోవార్డులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మతతత్వ సిద్ధాంతంతో బీజేపీ గ్యారంటీలేని ఆరు పథకాలతో కాంగ్రెస్ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలను పదేళ్ల క్రితం మర్చిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేసే సత్తా ఉందా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలమైందన్నారు. ఈ విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టుల నిర్మాణంతో సిద్దిపేటజిల్లా ప్రాజెక్టుల ఖిల్లాగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో మూడవ వార్డు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్టారెడ్డి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బిజెపి కాంగ్రెస్లకు చోటు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి అని ప్రజలకు తెలుసు అన్నారు. ఉమ్మడి ఏడు మండలాల్లో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నామన్నారు. కొండ పోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు తుమ్మ నరసింహులు పాల్గొన్నారు.

శబరిమలైకి ఆర్టీసీ అద్దె బస్సులు రెడీ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో నుంచి శబరి మలై వెళ్లే వారికి అద్దె బస్సులు అందుబాటులో ఉన్నాయని గజ్వేల్ ప్రజ్ఞాపూ ర్ ఆర్టిసి డిపో మేనేజర్ బి. సురేఖ తెలిపారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్ పట్టణ, పరిస రాల ప్రాంత ప్రజల కోసం తీర్థయాత్రల కోసం పెద్ద బస్సులు రెడీగా ఉన్నాయ న్నారు. తీర్థయాత్రలు వెళ్లి రావడానికి ఆర్టీసీ ప్రయాణం రక్షితమన్నారు. శబరిమల వెళ్లి అయ్యప్ప స్వామి భక్తులకు గజ్వేల్ నుండి అధునాతనమైన సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అద్దె బస్సు లు ప్రతిపాదికన అతి తక్కువ ధరల్లో అందించడం జరుగుతుందన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న వారి కోసం అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చామన్నారు. ఇద్ద రు వంట వారిని, లగేజ్ నిమిత్తం ఒక అసిస్టె ంట్ కు, 10 సంవత్సరాలలోపు ఉన్న ఇద్దరు కన్నె స్వాములకు సీట్లు లేకుండా ఉచితంగా ప్రయాణము అనుమతించనున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తీర్థ స్థలాలు దర్శించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప భక్తులు, సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బీజేపీ మాయమాటలు వినకండి



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మొదటి వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నేతి చిన్న సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డులో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఒకసారి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తిరిగి చూస్తే తలకాయ తిరిగి కిందపడిపోతారని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి ముఖ్యమంత్రి తోనే సాధ్యమైందని చెప్పారు.

వినూత్నరీతిలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ అందరి దృష్టి ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ యువ నాయకుడు ఎన్ సంతోష్ బుధవారం 10వ వార్డ్ లో కౌన్సిలర్ రహీమ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. భారీ మెజారిటీతో సీఎం కేసీఆర్ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రహీమ్,కో ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు,బి ఆర్ ఎస్ వార్డ్ అధ్యక్షులు బాబా, విష్ణు వర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సభకు కదిలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి కి మద్దతుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గజ్వేల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు మండలంలోని 16 గ్రామాలనుండి కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలారు. పాములపర్తి సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్, ర్యాకం యాదగిరి, తుప్పతి బిక్షపతి, గుర్రాల నర్సింలు, పత్తి నర్సింలు యాదవ్,నారయణరెడ్డి గోవర్ధన్ రెడ్డి, తదితరులున్నారు

మృతురాలి కుటుంబానికి ఎంపీపీ సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన కొమ్ము ఎల్లవ్వ, గతకొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందడంతో మద్దూరు మండల ఎంపీపీ బద్ధిపడగ కృష్ణారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్,రైతుబంధు కో ఆర్డినేటర్ దండు సోమయ్య, మాజీ సర్పంచ్ పుట్ట వెంకటరమణ రెడ్డి, సీనియర్ నాయకులు మానేపల్లి ప్రభాకర్,కాసర్ల రవి,కొమ్ము భాస్కర్,బండి కొమురయ్య,మానేపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కావొచ్చిన ఈవీఎం గోదాం నిర్మాణం



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బుధవారం కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఈవీఎం గోదాం వద్ద అదనంగా రూ.2.20 కోట్లతో పైఅంతస్తు, ఫస్ట్ లెవల్ చెకింగ్ భవనం, జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబందించి ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూంల నిర్మాణం పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం గదులను సిద్ధం చేస్తున్నట్లు ఆర్అండ్ బి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఎలక్ట్రిసిటీ కలెక్షన్, 24/7 రికార్డు అయ్యేలాగే సిసి కెమెరాల ఏర్పాటు, చుట్టూ స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, ఫస్ట్ లెవల్ చెకింగ్ హాల్ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్అండ్‌బీ ఈఈ రాములు, డిఈ వెంకటేశ్‌లను ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తొగుట విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-తొగుట

పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షణీయమని ప్రధానోపాధ్యాయులు ఏ.ఉపేందర్ అన్నారు. బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ జోనల్ స్థాయి పోటీలు సిద్దిపేటలో నిర్వహించారు. పోటీలలో తొగుట ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎస్డి బాబా అండర్ 14 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంపులలో ప్రథమ స్థానం సాధించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షణీయం అన్నా రు.శిక్షణ నిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్.మురళీ ధర్ ను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి యాదవ రెడ్డి లు అభినందించారని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

అభ్యర్థి పల్లా గెలుపు కోసం ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం బుధవారం చేర్యాల పట్టణం లోని 12వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రచారంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పెద్ద కొడుకు కేసీఆర్‌ను గెలిపించుకుందాం

- ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవతెలంగాణ-కొండపాక

పేదల పెద్ద కొడుకు కేసీఆర్‌ను గెలిపించుకుందామని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కేసీఆర్‌కు మద్దతుగా ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఇంటింటికి తిరుగుతూ బుధవారం కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి రవీంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే రైతులను ఆగం చేస్తారన్నారు. తెలంగాణకు దోకా చేసే కాంగ్రెస్ బీజేపీలను బొంద పెట్టాలన్నారు. నూతన కుకునూరు పల్లి మండలాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతగా కేసీఆర్‌కు మండలంలో భారీ మెజార్టీ ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేద్దామన్నారు. కార్యక్రమంలో ఈగ స్వామి దేవి నర్సింలు శ్రీనివాసరెడ్డి లంబ మైసయ్య మీరు రోజు కరుణాకర్ కంకణాల నర్సింలు కంకణాల నరేష్ రాచకొండ బిక్షపతి శివ స్వామి తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌ను ఆశీర్వదించండి



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి,పాములపర్తిలో ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి గణేష్ పల్లి, వర్ధరాజ్ పూర్‌లో, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి చేబర్తిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ ను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి. సంక్షేమం ఇలాగే కొనసాగుతుందని, కాంగ్రెస్ బిజెపిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల కనకయ్య,మాజీ ఎంపీటీసీ రాజేశం,ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, డైరెక్టర్లు రామదాస్ గౌడ్,రాములు గౌడ్,జాలని బాలనర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు ,నరేందర్ రెడ్డి, తాండ శ్రీనివాస్ గౌడ్, తాడూరి స్వామి గౌడ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు సిలివేరి శ్రీనివాస్ గౌడ్, అంబాదాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మన్, సుధాజర్, మురళి, శ్రీకాంత్ గౌడ్, బాలస్వామి, నర్సింలు, గణేష్, మల్లేశం, జయరాం, బాస్కర్, కార్యకర్తలు తదితరులున్నారు.

మాక్ పార్లమెంట్ ఆడిషన్‌లో గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో మాక్ పార్లమెంట్ ఆడిషన్‌కు హాజరయ్యారు. 34 మంది విద్యార్థులలో 22 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జీ.భాస్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారిలో ఎంపీసీఎస్ మూడో సంవత్సర విద్యార్థిని సౌజన్య ట్రైబల్ వెల్ఫర్ మినిస్టర్‌గా, బి.ఏ మూడో సంవత్సర విద్యార్థిని మనీషా స్పోర్ట్స్ మినిస్టర్‌గా, బీకాం రెండో సంవత్సర విద్యార్థిని సౌమ్య ఫైనాన్స్ మినిష్టర్‌గా మిగతా విద్యార్థులు అధికార ఎంపీలుగా ఎన్నిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 25 తేదీన మాక్ పార్లమెంట్ జరగనుందని అన్నారు. ఇందులో పాల్గొన విద్యార్థులకు సర్టిఫికెట్ జారిచేయనున్నారాని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించి ఎంపికయ్యేలా కృషి చేసిన అధ్యయకురాలు డా. రాధారాణికి మరియు పాల్గొన విద్యార్థులను అభినందించారు.

బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ మర్కుక్ మండల ఇంచార్జి, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల కోడలు క్షమితతో కలిసి మండల పరిధిలోని పాతూరు, పాములపర్తి గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ మెనిఫేస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈటల రాజేందర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి మర్కుక్ మండలాద్యక్షులు రమేష్, నాయకులు రాజేందర్‌సింగ్, తిరుపతిరెడ్డి, సాయిరెడ్డి రాంరెడ్డి, శంకర్ రెడ్డి,నర్సింలు, అప్పాల మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, సుర్వీ వెంకట్‌గౌడ్, మహేందర్, సాయిరెడ్డి, బాలకృష్ణ, ప్రవీణ్, కిషోర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఎగోండ,అంజిరెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. కాంగ్రెస్ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంచు రమేష్ బుధవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రమేష్‌తో పాటు అతని అనుచరులు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. రమేష్ కాంగ్రెస్‌ను వీడడంతో ఆ పార్టీకి భారీ నష్టమనే చెప్పాలి. గతంలో పార్టీ నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి గణేష్ చేరడంతో కాంగ్రెస్ పార్టీకి దెబ్బమీద దెబ్బ పడిందని చెప్పొచ్చు.

హరీశ్ రావుకే మా మద్దతు



నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట డీజే యూనియన్ సభ్యులందరూ సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి హరీశ్‌రావుకు తమ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తూ మద్దతు పత్రాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండమ్ సంపత్ రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి శ్రీనివాస్, డీజే యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మద్దూరులో హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



నవతెలంగాణ-మద్దూరు

ఈ నెల 25న మద్దూరు మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ప్రచారం ఉన్నందున మద్దూరు మండల కేంద్రంలో హెలీక్యాప్టర్ దిగేందుకు బుధవారం స్థలాన్ని పరిశీలించినట్లు చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మద్దూరు మండల కేంద్రానికి మంత్రి హరీష్ రావు హెలి క్యాప్టర్ లో వస్తున్న సందర్భంగా హెలి ప్యాడ్ స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ అందే భూపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, నాయకులు బూరుగు నర్సింలు, ఎండి సిద్ధిక్, నీలాబాలకృష్ణ పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. దుబ్బాకని అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-దుబ్బాక



తనకు ఒక్క అవకాశమిస్తే దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ (ఆర్ఎస్ పీ) దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి గౌటి మల్లేష్ కోరారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

నవతెలంగాణ-బెజ్జంకి

మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ బాబుమియా బుధవారం అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్,వడ్లూర్ గ్రామాల్లో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించి ఖబరిస్తాన్ కు స్థలం అందజేసిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దేన్నఇ అన్నారు. .పలువురు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం వారి విజ్ఞతకు నిదర్శనమని బాబుమియా అసహనం వ్యక్తం చేశారు.